ధ్యానము
ఆధ్యాత్మిక జీవనము



స్వామి యతీశ్వరానంద

ధ్యానము
ఆధ్యాత్మిక జీవనము

ఆంగ్ల మూలం : **స్వామి యతీశ్వరానంద**

అనుసృజన : **ఎమ్. శివరామకృష్ణ**

రామకృష్ణ మఠం

దోమలగూడ, హైదరాబాదు-500 029

ధ్యానము
ఆధ్యాత్మిక జీవనము

ఆంగ్ల మూలం : **స్వామి యతీశ్వరానంద**

అనుసృజన : **ఎమ్. శివరామకృష్ణ**

రామకృష్ణ మఠం

దోమలగూడ, హైదరాబాదు-500 029

Published by
Adhyaksha
Ramakrishna Math
Domalguda, Hyderabad - 29

II - 3M - 11 - 2010
12023

Printed in India at
Graphica Printers
Hyderabad.

విషయ సూచిక

మొదటి భాగం - **ఆధ్యాత్మిక ఆదర్శం ... 1**

1.

ఆధ్యాత్మిక అన్వేషణ

ఆధ్యాత్మిక పరివర్తన

యువరాజు సిద్ధార్థుడు తన రాజప్రాసాదపు ఉద్యానవనంలో ఒంటరిగా కూర్చొని పరిపరి విధాల ఆలోచిస్తున్నాడు. అర్ధరాత్రి అయింది. ప్రపంచం యావత్తూ చీకటిలో నిశ్శబ్దంగా నిద్రిస్తోంది. విందు భోజనాలు, వాటి తర్వాత జరిగిన ఆస్థాన నర్తకీమణుల నాట్యాలు, కేరింతలతో అతడు విసుగుచెంది ఉన్నాడు. విపరీతమైన అసంతృప్తి, ఏదో తీరని లోటు అతనిలో పెరిగిపోతున్నాయి. హఠాత్తుగా కొన్ని దివ్యమైన కంఠస్వరాలను విన్నాడు. ఒక శ్రావ్యమైన సామూహిక గానాన్ని కొందరు దేవతలు ఆలాపించసాగారు.

మన తపన విశ్రాంతి కోసం, కానీ అది లభించదు !
ఎటునుంచి వచ్చాం, ఎటు పోతున్నాం, మనకేమాత్రం తెలియదు !
ఈ నవ్వు ఏడ్పుల త్రోవలో మళ్ళీ మళ్ళీ పోవలసిందే !
ఈ త్రోవ ఎటు పోతుందో, ఈ కపట నాటకాన్ని ఎందుకు ఆడాలో
తెలుసుకునే మన ప్రయత్నం ఎప్పుడూ వృథాయే !
ఓ నరుడా! నీ స్వప్నం నుంచి, మేలుకో మళ్ళీ ఈ వలలో చిక్కుకోకు !

సిద్ధార్థుడు లేచి, నిద్రిస్తున్న తన భార్యాపుత్రులను ఆఖరిసారిగా చూసి, తనను బుద్ధునిగా మార్చిన చారిత్రాత్మక పథంలో పయనించడానికి ఉద్యుక్తుడయ్యాడు.

ఇలా ఆధ్యాత్మిక పథంలో పయనించిన సిద్ధార్థుడు ఏకాకి కాదు. *కఠోపనిషత్తు (1.3.14)* ఇలా చెపుతోంది: "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్ నిబోధత।" అంటే "లేవండి! మేల్కొనండి! గురువరేణ్యులను అనుసరించి సత్యాన్ని సాక్షాత్కరించు కోండి." అనాది కాలం నుంచి భగవంతుడు గొప్పగొప్ప ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా "శిలువనెత్తుకుని (బాధ్యతను తలకెత్తుకుని) తనను అనుసరించ

మని” చెప్పే తన సందేశాన్ని మానవునికి వినిపిస్తూనే ఉన్నాడు. దీనికి తలొగ్గి ప్రాక్–పశ్చిమ దేశాల నుండి వేలకొద్దీ ప్రజలు తమ సమస్తాన్నీ విడిచి మహోన్నత మైన ఆధ్యాత్మిక సామ్రాజ్యానికి పయనించారు. సామాన్య ప్రజానీకానికి ఈ ప్రపంచమూ, అది అందించే సుఖాలూ ఎంతో ముఖ్యంగా కనిపిస్తాయి. కానీ మనుష్యులలో కొందరు అమరమూ, అనంతమూ అయిన దానికోసం తపించే వారుంటారు. సత్య సాక్షాత్కారం కోసం స్వామి వివేకానంద పడ్డ తీవ్ర వ్యాకులత, అకుంఠిత దీక్షతో ఆయన చేసిన అన్వేషణను ఒకసారి తలచుకోండి. ఆయన పవిత్రత, సామర్థ్యం, అందం, మేధస్సు, ప్రతిభ అసమానమైనవి. ఆయన తలచు కుంటే ప్రాపంచిక జీవితంలో ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అవలీలగా అధిరోహించి ఉండేవారు. కుటుంబ దారిద్ర్యం, నిస్సహాయతలు ఆయనను ప్రాపంచిక జీవితంలోనికి లాగడానికి ఎంతో ప్రయత్నించాయి. ఇన్ని అవరోధాల మధ్య కూడా ఆయన వైరాగ్య పూరితమైన, సేవాదృక్పథంతో నిండిన జీవితాన్ని ఎన్నుకున్నారు.

ప్రతివ్యక్తి జీవితంలోనూ ఏదో ఒక రోజు ఆధ్యాత్మిక ఆదర్శంపై అభిరుచి కలిగే తీరుతుంది. అప్పుడు వారికి ప్రపంచంలో ఏదీ సంతృప్తిని ఇవ్వదు. ఆ ఉన్నత ఆదర్శాన్ని ప్రాప్తించుకునే వరకూ వారికి మనశ్శాంతి లభించదు. ఈ వ్యాకులత, ఆంతరంగిక జాగృతి – ఇవే ఆధ్యాత్మిక జీవనానికి నాంది పలుకుతాయి. ఆధ్యాత్మిక ఆదర్శం వారిని ప్రబలంగా ఆకర్షించి, జీవితాంతం అంటిపెట్టుకుని ఉంటుంది. ఈ విధంగా ప్రాపంచికమైన ఆదర్శాలను వదలి ఆధ్యాత్మికమైన ఆదర్శాలను అనుసరిం చడమే ఆధ్యాత్మిక పరివర్తన. దీనితోనే ఆధ్యాత్మిక జీవనం ప్రారంభమౌతుంది. ఈ పరివర్తన కొందరిలో హఠాత్తుగా జరిగితే మరి కొందరిలో క్రమక్రమంగా జరుగుతుంది.

ఏ దేశంలోనైనా, ఏ కాలంలోనైనా నిజంగా పరివర్తన చెందిన వ్యక్తులు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారు. మనం అంగీకరించినా అంగీకరించకపోయినా, నిజమైన ఆధ్యాత్మిక జీవనం అనేది కొద్దిమందికి మాత్రమే సాధ్యం. ప్రజలందరూ ఆధ్యాత్మిక జీవనం గడపడం అనే ఆలోచన వినడానికి సొంపుగా ఉన్నా ఆచరణలో సాధ్యం కాదన్నది ఒక కఠోరమైన వాస్తవం. భగవద్గీత ఇలా వివరిస్తోంది:

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥ (7.3)

"అనేక వేలమంది మనుజులలో ఏ ఒక్కడో మోక్షసిద్ధికై యత్నించుచున్నాడు. అట్లు యత్నించు వారైన అనేకమందిలో ఏ ఒక్కడు మాత్రమే నన్ను వాస్తవముగ తెలిసికొనగల్గుతున్నాడు"

"వేలకొద్ది జనులలో చాలా కొద్దిమంది మాత్రమే ఆధ్యాత్మిక జీవనానికి ఆకర్షితులౌతారు. అటువంటి ఆధ్యాత్మిక సాధకులలో బహుకొద్ది మందికి మాత్రమే అత్యున్నతమూ, చైతన్యానికి కూడా అతీతమూ అయిన సాక్షాత్కారం లభిస్తుంది."

కానీ మనం నిరాశ చెందకుండా, ఆ ప్రయత్నించే కొద్దిమందిలో మనం కూడా ఉన్నామని భావించుకుని, ఆ ఆధ్యాత్మిక ఆదర్శం కోసం తీవ్రంగా శ్రమిద్దాం.

ఆధ్యాత్మిక జీవనంపై కోరిక ఒక అపూర్వమైన ఆశీర్వాదం

ఆధ్యాత్మిక జీవనంలో కూడా ఉన్నతస్థాయికి చెందినవారు కొందరుంటారు. గొప్పగొప్ప ఋషులు, మునులు, వివిధ మతాలలోని సాక్షాత్కారం పొందిన మహనీయులు ఈ కోవకు చెందుతారు. కానీ ప్రాపంచికులు, భాగ్యవంతులు అయిన ఉన్నతవర్గాలు ధనాన్ని దాచుకున్నట్టు వీరు తమ ఆధ్యాత్మిక సంపదలను దాచుకోరు. పైగా తాము అనుభవిస్తున్న సంపదలను ఇతరులకు అందించడంలో ఎంతో ఆనందిస్తారు. అయితే సామాన్య ప్రజానీకంలో బహు కొద్దిమంది మాత్రమే ఆ సంపదల గురించి పట్టించుకోవడం దురదృష్టకరం. చాలామందికి ఆధ్యాత్మిక సౌధాల వెచ్చదనపు హాయి రుచించదు. తమ మురికికూపాలలో దొర్లడాన్నే వారు ఇష్టపడతారు. గుఱ్ఱాన్ని నీటి వద్దకు తీసుకుపోవచ్చు కానీ దానికి ఇష్టం లేకుండా నీరు త్రాగించలేం కదా! కాబట్టి మన చుట్టూ ఎంతమంది ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తున్నారో చూడవలసిన పనిలేదు. ఆ ఉన్నతమైన ఆదర్శపు అభిరుచి మీకు అందితే, మీరు దానిని అనుసరించి, దానికి కావలసిన నియమాలను పాటించాలి. ఆ ఆదర్శాన్ని ఇతరులు ఖాతరు చెయ్యకపోతే దానిని గురించి మనం చేయగలిగింది ఏమీ లేదు. ఆధ్యాత్మిక జీవనం కొరకు అందరూ (ప్రాపంచీకులు) పయనించే మార్గంలో కాకుండా మనం వేరేత్రోవ ఎంచుకోవడం తప్పనిసరి.

ఆదిశంకరాచార్యులు వివేకచూడామణిలో ఇలా వచించారు:

దుర్లభం త్రయమేవైతద్దేవానుగ్రహ హేతుకమ్ ।
మనుష్యత్వం ముముక్షుత్వం మహాపురుష సంశ్రయః ॥

"మనుష్యజన్మ, మోక్ష కాంక్ష, మహాపురుషుల సాంగత్యం – ఈ మూడూ మనిషికి లభించడం ఎంతో దుర్లభం. భగవంతుడి అనుగ్రహం ఉంటే తప్ప ఇవి లభ్యం కావు."

కానీ ఈ మూడూ కూడా సరిపోవు, వీటితో లబ్ధి పొందేందుకు మనకు ఎంతో వ్యాకులత ఉండాలి. అంతేకాక ఆధ్యాత్మిక జీవనం కోసం మన సర్వస్వం త్యాగం చెయ్యడానికి సిద్ధంగా ఉండాలి. ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కొనేందుకు ఉద్యుక్తులమై ఉండాలి. ఆ పరమగమ్యం కోసం ఎన్ని కష్టాలు పడటానికైనా సిద్ధంగా ఉండాలి.

మన మనస్సు అత్యున్నతమైన, శాశ్వతమైన ఆదర్శాల పట్ల ఆకర్షణ కలిగి ఉండడం ఒక సుకృతంగా భావించాలి. మనం స్థిరంగా, క్రమక్రమంగా ఉన్నత పథంలోకి పయనిస్తూ, గమ్యం చేరే వరకూ పట్టు సడలించకూడదు. ఒక్కొక్కసారి మనం నీరసపడి పట్టు సడలించే ప్రమాదం ఉంది. కాబట్టి మనం ఆధ్యాత్మిక తీవ్రతను ఏ మాత్రం తగ్గించకుండా కొనసాగించాలి. చాలామంది కొంతకాలం శ్రమించిన తర్వాత ఆసక్తి కోల్పోతారు. పట్టువదలకుండా ఆధ్యాత్మిక సాధనలు, గ్రంథపఠనం, ఆత్మ విశ్లేషణ చేయగలిగేంత స్థాయిలో వారి మనస్సులు ఉండవు. వారి మనస్సులకు బాహ్యదృష్టి, చంచలత్వం ఎక్కువ. కాబట్టి ఈ విషయంలో మనం జాగ్రత్తగా ఉండాలి. 'అకుంఠిత దీక్ష' అనేది ఆధ్యాత్మిక జీవనానికి అత్యవసరం. పట్టు సడలించకుండా, నీరసపడకుండా, అధైర్యం, అయిష్టత దరిచేరనీయక శ్రమిస్తేనే ఆధ్యాత్మిక పురోగతి సాధ్యమౌతుంది. విలియమ్ వర్డ్స్‌వర్త్ అనే ఆంగ్లకవి తన పద్యంలో "మన జన్మ అంతా నిద్ర, మరపు, అశ్రద్ధల మయంగా ఉంటుంది" అన్నాడు. ఇంకొక పద్యంలో, "ఈ ప్రపంచం దుర్భరం. ధన సంపాదనలోనూ, ఖర్చులోనూ మునిగిపోయి మన శక్తినంతా వృథా చేసుకుంటున్నాం" అంటాడు. వీటిలో మనం కాలం గడపకూడదు.

శాశ్వతమైన సంతృప్తి అనేది ఈ ప్రపంచంలో లేనేలేదు

మనకు అనేక వస్తువులు దొరుకుతూ ఉంటాయి కానీ కోరినది దొరకదు. ఒకవేళ అనుకున్నది దొరికినా, అప్పటికి ఆ వస్తువు మీద ఉండే కోరిక మరొక వస్తువు మీదకి మరలివుంటుంది. చాలామంది వారి కోరికల నిజతత్త్వాన్ని తెలుసుకోలేక ప్రాపంచిక విషయాల వెంట పరుగెడుతుంటారు. నిజానికి ఎన్నడూ మార్పుచెందనిది, శాశ్వతమైనది మాత్రమే యథార్థమైన సంతృప్తిని ఇవ్వగలదు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=2032

* * *